# అడల్ట్స్ ఓన్లీ కథ



A

# మురళీరవం

''పాలు తీసుకోండి''

రవళి మాటలు విన్పించనట్లు పక్కకి జరగబోతున్న మురళిని చేత్తో పట్టుకుని,

''నేనంటే ఇష్టం లేకుండా నన్నెందుకు పెళ్లి చేసుకున్నారు? లోపలికి వచ్చి అరగంట దాటుతున్నా...'' అంది గద్గదమవుతున్న గొంతుతో.

''అరె...రె.. అదేంలేదు. నేను...నేనే నీకు తగనేమోనని..'' అప్పజెప్పినట్ట న్నాడు.

''ఇప్పుడు రావాల్సిన డౌటా ఇది?'' అందాశ్చర్యంగా.

మంచం మీదున్న మల్లెలు కిటికీ నుండి వచ్చే చల్లని గాలితో కలిసి సువాసనల్ని గదంతా వ్యాపింపజేస్తున్నాయి.

'అప్పుడే వచ్చింది' అందామనుకున్న మురళీ మనసు పెళ్లిచూపుల గతంలోకి వేగంగా వెళ్లింది.

ఎం. వెంకటేశ్వరరావు

★ ★ ★

మురళీ పెళ్లిచూపుల ఎపిసోడ్‌కి వెళ్ళేముందు అతన్ని గురించిన చిన్న పరిచయం చదవండి ముందు...


మురళీప్రసాద్‌కి వాళ్లవాళ్లా పేరెందుకు పెట్టారో గానీ పేరుకు తగిన విధంగా నీలమేఘశ్యాముడి మేనిఛాయను మించిన నల్లని శరీర ఛాయతో ఎంత మందిలో ఉన్నా కొట్టొచ్చినట్టు కన్పిస్తాడు. ఆ కాంప్లెక్స్‌తోనే బాల్యం నుండి తనకన్నా రంగెక్కువున్న వాళ్లని చూస్తే వాళ్ల దరిదాపుల్లోకి వెళ్ళేవాడు కాదు.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్ డిప్లొమా చదివి సొంతంగా కారు గ్యారేజీ నడుపుతూ, పదిమందికి ఉపాధి కల్పిస్తూ, మంచి సంపాదనతోనే ఉన్నాడు కానీ మనశ్శాంతికి మాత్రం దూరంగా ఉన్నాడు. కారణం... పెళ్లీడు తననెక్కడ ఓవర్ టేక్ చేసి వెళ్ళి పోతుందోనని బెంగ మురళీప్రసాద్‌లో ముదిరిపోయింది. థర్టీప్లస్‌లో ఉన్నా వయసు మాత్రం ఐదేళ్ళు తగ్గించి చెప్తుంటాడు.

మ్యాట్రిమోనియల్స్, మ్యారేజ్‌బ్యూరోలు, ఇంటర్నెట్...ఒకటేమిటి పెళ్లి సంబంధాల గురించి ఏ మూలనుండి సమాచారం అందినా ఆఘమేఘాల మీద ఆరా తీసి తీరా వెళ్లిచూశాక చుక్కెదురై తిరిగిరావడం పరిపాటైపోయింది మురళీప్రసాద్‌కి.

పరిచయస్తులూ, ఫ్రెండ్సూ మురళీని ముద్దుగా పి.కె.పి (పెళ్లికాని ప్రసాద్...ఆమధ్య వచ్చిన సినిమా ప్రభావంలెండి) అని పిలవడం మొదలెట్టారు.

తల్లిదండ్రులూ తమ శక్తి వంచన లేకుండా కొడుకు పెళ్లికోసం కాలికి బలపం కట్టుకుని తిరుగు



శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన

తున్నా, వియ్యానికి ఒకళ్ళూ సుముఖత చూపకపోవడంతో విసిగిపోయిన మురళీ తండ్రి-

''ఇహనైనా ఏ అమ్మాయినైనా ప్రేమించరా! జాతి, మత, కుల విచక్షణ వదిలి, ఆస్తి అంతస్థుల తారతమ్యాలు లేకుండా సర్వఖర్చులు నేనే భరిస్తాను. మాకో కోడలు ఇంటికొస్తే చాలు'' అని భరోసా ఇచ్చేశాడు.

గ్రీన్‌సిగ్నల్ పడి లైన్‌క్లియరైంది కదా అని ప్రేమించడంలో ప్రవేశం లేని మురళీప్రసాద్ భయం భయంగా సైటు కొట్టిన రాధిక దగ్గరకి డైరెక్టుగా వెళ్లి ''పెళ్లిచేసుకుంటాను! ఒప్పుకుంటావా?'' టైపు సినిమా డైలాగులు చెప్పేసరికి ''చెప్పుచ్చుక్కొడ్తానన్న'' సదరు రాధిక ఇంకొంచెం రెచ్చిపోయి ''పిచ్చివేషాలేస్తే పోలీసులకు పట్టిస్తాను'' అని హెచ్చరించి చివరికి బోనస్‌గా ''నీ తారుడబ్బా మొహానికి పెళ్ళొకటే తక్కువ. వెళ్లి అద్దంలో చూసుకో. నీకూ నాకూ మ్యాచింగ్ అవుతుందో లేదో తెలుస్తుంది'' అని తీవ్రస్థాయిలో విరుచుకుపడేసరికి ముప్ఫయి రోజుల పాటు ఎవరికీ చెప్పుకోలేని బాధతో ఒంటరిగా ఫీలయ్యీ అయ్యీ చివరికి ఆ ఫీలింగ్ నుండి ఉద్భవించిన జీవితసత్యాన్ని మననం చేసుకుంటూ-

'ఈ. జన్మకి తనకి కల్యాణయోగం లేదిక' అని రూఢీ చేసుకుని పగలంతా గ్యారేజ్ పనితో అలిసిపోయి అర్ధరాత్రివరకూ సిడి సినిమాలు చూసి సొలసిపోయి పెళ్లి ఊసు మర్చిపోయి నిద్రపోవడం అలవాటు చేసుకుని కాలం వెళ్లబుచ్చుతున్న తరుణంలో...

ఆకాశవాణి తన స్వరాన్ని అమలాపురంలో ఉంటున్న మురళీ మేనమామ సుబ్రమణ్యం స్వరంలోకి చేర్చి ఫోన్‌లో-

''పెళ్లి సంబంధం సిద్ధంగా ఉంది యుద్ధ ప్రాతిపదిక మీద సిద్ధమై వచ్చెయ్యండి'' అనడంతో..

ఎడారిలో కురిసిన తొలకరి చినుకుల్లా మురళీ మనసు పరవళించిపోయింది.

అంతే! ఆఘమేఘాల మీద బంధుజన సపరివార సమేతంగా 'రాజువెడలె రవితేజములలరగ'' అన్నట్టు అమలాపురం సుబ్రమణ్యం ఇంటికి మరుసటి రోజుకల్లా వచ్చేశాడు మురళీప్రసాదు.

★ ★ ★

ఇదండీ! మన మురళీ ప్రసాదు బ్రీఫ్ బయోడేటా!

పెళ్లిచూపులకెళ్తున్నాడు చూసొద్దాం రండి.

ఆరోజు సాయంత్రమే సుబ్రమణ్యం పెళ్లిచూపులు ఏర్పాటుచేశాడు. మురళికి అలవాటైన టెన్షనే అయినా అటెన్షన్‌లో అద్దం ముందు నిలబడి అరగంటసేపు చర్మసౌందర్యానికి మెరుగులు దిద్ది పెళ్లిచూపులకోసమే కొన్న కొత్త డ్రెస్సేసుకుని సుబ్రమణ్యం సారధ్యంలో పెళ్లిచూపులకి రామ్మూర్తిగారింట్లోకి ఎంటరయ్యాడు మందీ మార్బలంతో.

ముందు గదిలో వేసిన సోఫాల్లో కుర్చీల్లో అందరూ సుఖాశీనులయ్యారు. కుశలప్రశ్నలనంతరం సుబ్రమణ్యానికి తమ వంశ చరిత్ర విన్పిస్తున్న రామ్మూర్తి సడెన్‌గా భార్యవైపు చూసి ''ఫలహారాలు పట్రా'' అని ఆదేశించాడు.

''వద్దండీ బాబూ! కతికితే అతకదంటారు. ముందు అమ్మాయిని చూపించండి'' అన్నాడు సుబ్రమణ్యం.



## గ్లామరస్ శ్రీదేవి

అలనాటి హీరోయిన్ మంజుల కూతురు శ్రీదేవి బాలతారగా వుండే రోజుల్లో బాగా లావుగా వుండేది. ఆ తర్వాత స్లిమ్మయ్యాకే హీరోయిన్ వేషాలకి వచ్చింది. కానీ మళ్లీ తన పాత ధోరణిలోకే వెళుతోందేమో అనిపిస్తోంది ఆమె లేటెస్టు స్టిల్స్ చూస్తుంటే. ఆ మాటెలా వున్నా ప్రస్తుతం తెలుగు, తమిళంలో క్రమంగా బిజీ అవుతోంది శ్రీదేవి. తాజాగా 'ఆదిలక్ష్మి'లో నటిస్తోన్న శ్రీదేవికి మంచి రోజులు వస్తున్నట్టే వున్నాయని సినీ జనాల ఉవాచ.

లోపలికి వెళ్ళబోతున్న రామ్మూర్తి భార్య కాళ్లకి బ్రేకులు పడ్డట్టాగింది.

''అలాగే'' అని మళ్ళీ భార్య వైపు తిరిగి అమ్మాయిని తీసుకురమ్మని కళ్లతోనే ఆర్డర్ వేశాడు రామ్మూర్తి.

పదినిముషాల తర్వాత రామ్మూర్తి భార్యతో వచ్చిన అమ్మాయిని చూసి అదిరిపడ్డ మురళి రెప్పవాల్చడం మర్చిపోయి ఆమెనలాగే చూస్తుంటే గమనించిన మురళీ అక్క చిన్నగా దగ్గడంతో గ్రహించిన మురళి చూపు మరల్చి 'ఆహా! సాదా చీర చుట్టుకున్న ఇటాలియన్ శిల్పంలా ఉంది' అనుకున్నాడు మనసులో.

అందరకీ నమస్కరించి కూచుందామె.

''నీ పేరేమిటమ్మా!'' సుబ్రమణ్యం అడిగాడు.

''రవళి'' రామ్మూర్తి బదులిచ్చాడు.

''ఏం చదువుకున్నావు?'' మురళీ అక్క ప్రశ్నకి-

''బిఎస్సీ బిఇడి'' రవళి నోరు విప్పేంతలోనే అప్పజెప్పాడు రామ్మూర్తి.

''ఉద్యోగం చేస్తున్నారా?'' మురళీ బావ అడగ్గానే,

''ఖాళీగా ఉండడం ఎందుకని కాన్వెంట్లో టీచరుగా చేస్తోంది'' అని రామ్మూర్తే బదులిచ్చేసరికి అందరూ ఆయన వైపోకలా చూశారు.

''వంటా వార్పూ వచ్చా!'' మురళీ పిన్ని ప్రశ్నకి మళ్ళీ రామ్మూర్తి నోరు విప్పబోతుంటే-

''అమ్మాయిని చెప్పనివ్వండి కంఠం వింటాం'' నవ్వుతూ సుబ్రమణ్యం అడ్డుకునేసరికి రవళికి నోరు విప్పక తప్పలేదు.

అందర్నీ ఓమారు చూసి ''వచ్చండీ! వంట బాగా చేస్తాను'' అంది రవళి మాట విని మురళి 'ఆహా! కోయిల ఈమె గొంతులో కాపురముందేమో!' అనుకున్నాడు మనసులో.

''సంగీతంలో ఏమైనా ప్రవేశం ఉందా?'' అని మురళి తల్లి అడగ్గానే వచ్చు అంటుందేమోనని ఆశపడ్డ మురళిని,

''రాదండీ'' అన్న రవళి జవాబు నిరాశపరిచింది.

''నేర్చుకోవాలన్న అభిరుచి అమ్మాయికి, చెప్పించాలన్న ఆసక్తి మాకూ ఉన్నా ఇన్నేళ్ళూ చదువుల్తోనే సరిపోయింది. ఇహ మీదట...'' అన్నాడు రామ్మూర్తి.

రవళి వైపు కన్నార్పకుండా చూస్తున్న మురళిని మనసు ఓ ప్రశ్నడిగింది.

''తంతే... బూరెలబుట్టలో పడ్డావు.

రవళి రవ్వలడ్డూలా ఉంది. ఆమెకి నువ్వునచ్చితే... ఒప్పేసుకో''

''ఆశపడడానికైనా అర్థముండాలి. ఆమె అందం ఎక్కడ? నువ్వెక్కడ. ఆమె పక్కన నువ్వెలా ఉంటావో నీకే తెలియట్లా!'' బదులిచ్చింది అంతరంగం.

పదినిముషాలు అంతర్మథనానంతరం మనసుకే ఓటేశాడు.

అంతలో రవళి కాఫీ ట్రేతో రావడంతో ఆలోచనల్ని ఆపుజేసి కాఫీ గ్లాసందుకుంటూ సన్నగా, నాజూగ్గా ఉన్న ఆమె చేతివేళ్లపై నుండి దృష్టి మెల్లగా పైపైకి జరిపి ఆమె మొహంలోకి చూశాడు. ఆమె తన వైపు చూడకుండా వెళ్లిపోవడంతో...

'పిచ్చిమనసు ఆశపడ్తోంది కానీ ఆమెకి తను నచ్చడమేమిటి? భ్రాంతి కాకపోతే' అని తనకు తానే సర్దిజెప్పుకున్నాడు.

కాఫీలయ్యాక ''మరిక సెలవిప్పించండి'' అంటూ లేచాడు సుబ్రమణ్యం.

వాకిలి దాకా వచ్చిన రామ్మూర్తి-

''అబ్బాయికి అమ్మాయి నచ్చిందీ లేనిదీ తెలిస్తే మిగిలిన విషయాలు కూడా..'' నీళ్లు నమిలినట్టన్నాడు.

'ఆలోచించుకునేందుకు ఏముంది మామయ్యా! నచ్చిందని చెప్పక' అని మనసులో అనుకుని పైకి మాత్రం పెదవి కదపకుండా సుబ్రమణ్యం వైపు చూశాడు మురళి.

''అయినా అబ్బాయినో మాట కనుక్కుంటే..'' అని రామ్మూర్తి అనగానే మురళి వైపు చూశాడు సుబ్రమణ్యం.

ఇప్పుడు ఇరకాటంలో పడ్డది మురళీ మనసు.

''మామయ్యా! నాకు అమ్మాయి నచ్చడంలో ఆశ్చర్యం లేదు. కానీ నేనామెకి నచ్చానో లేదో...'' మనసులో మాట బయటపెట్టాడు మురళి.

''మీకా అనుమానమే అక్కర్లేదు. రవళి నే గీసిన గీత దాటదు'' మాటల్లోనే తన హిట్లర్ అధికారాన్ని వ్యక్తపరిచాడు రామ్మూర్తి.

''అలా అనడానికీ, వినడానికీ ఇదేమైనా పాతకాలమా? కల్సి జీవించాల్సింది వాళ్లిద్దరూ. ఏకపక్ష నిర్ణయం ఉభయులకూ శ్రేయస్కరం కాదు. వెళ్లి అమ్మాయి అభిప్రాయం తెలుసుకుని రండి'' అని సుబ్రహ్మణ్యం అనేసరికి మారుమాట్లాడకుండా లోపలికెళ్లిన రామ్మూర్తి ఐదు నిముషాలాగి వచ్చి...

''నే చెప్పలేదుటండీ...మా రవళికి సమ్మతమే'' అన్నాడు.

''మరింకేం..శుభస్య శీఘ్రం'' అన్నాడు సుబ్రమణ్యం.

★ ★ ★

భుజం మీద బరువుగా అన్పించేసరికి ఫ్లాష్ నుండి బయటికొచ్చి తలెత్తాడు మురళి.

చనువుగా పక్కకొచ్చి కూర్చుని భుజం మీద రెండో చెయ్యి వేసింది. ఆమె కరస్పర్శకి కొండమీద నుండి భుమ్మీద పడే జలపాతంలా మనసులో నిద్రిస్తున్న మధుర స్పందనలు ఒక్కసారిగా ఒళ్ళు విరుచుకుని బయటికొచ్చాయి.

ఆమె తమలపాకుల్లాంటి అరచేతులు చెంపల్ని సుతారంగా స్పృశిస్తుంటే మురళి మనసు ఉప్పొంగిన గంగాతరంగం అయింది. ఇన్నేళ్ళూ ఊహల్లో ఎదిగిన ఊసులు, ఊయల లూగుతున్నట్టు అన్పించింది.

అయినా మనసులో ఏదో జంకు.

రవళి మరింత దగ్గరకి జరిగి నాజూకైన తన కుడిచేతి వేళ్లతో మురళి చుబుకం పట్టుకుని మొహాన్ని తనవైపు తిప్పుకుంటుంటే ఆమె స్పర్శలోని సుఖానికి విముఖత చూపలేక, మౌనంగా తల ఆమె వైపు తిప్పాడు.

''నిజం చెప్పండి... నేనంటే ఇష్టం లేదు కదా?'' మళ్లీ అడిగింది రవళి.

''అని నేనన్నేదే...''

''మరి!?''

''మరీ...మరీ...నన్ను నువ్వు మనస్ఫూర్తిగానే నీ జీవితంలోకి ఆహ్వానించావా?'' అన్నాడటు గొంతు పెగల్చుకుని.

''అదే ప్రశ్న నేనూ అడుగుతున్నాను'' అంది.

''నాలో ఏం చూసి ఈ పెళ్లికి

## గ్రాడ్యుయేట్ ఇలియానా!

**ఇంజనీరింగ్‌లో జాయిన్ అవుదామనుకున్న లయ సినిమాల్లో బిజీ కావడంతో చదువు ఆగిపోయింది. అయితే ఆమె ప్రయివేటుగా చదువుని కొనసాగించి ఇటీవలే ఎంసీఏ కూడా పూర్తి చేసేసింది. ఇలాగే కుర్రకారు క్రేజీ స్టార్ ఇలియానాకి సినిమాల్లో చాన్స్‌లు వచ్చిపడడంతో ప్లస్ టూ చదువుని మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. ఎలాగైనా తన పేరు పక్కన ఓ డిగ్రీ వుండాలనే పట్టుదల ఆమెలో పెరిగిపోయిందిట. ఇలియానా ఇప్పుడు ప్రయివేటుగా డిగ్రీ పరీక్షలు రాస్తోంది. ఆల్రెడీ ఫస్టియర్ కంప్లీట్ చేసేసింది. ఇక రెండేళ్ల చదువు కూడా ఇలాగే చదివేసి డిగ్రీని సొంతం చేసుకోవాలనుకుంటోందిట.**



ఒప్పుకున్నావు?''

''అంటే?'' అర్థంగానట్టందామె.

''అంటే నీ అందం, చదువు ముందు నేను..''

''పెళ్ళికి ఇవే ముఖ్యమా?''

''సహజంగా ప్రతి ఆడపిల్లా కోరుకునేది భర్త అందాన్ని, చదువుని, ఉద్యోగాన్నే కదా!''

తన చేతుల్లో ఉన్న మురళీ మోహాన్ని వదిలి, లేచి నుంచుని అతని వైపు చూస్తూ...

''ఓహో! అందం అంటే...?''

''ఒక్కసారి చూస్తే మళ్లీ చూడాలన్పించేదని ఎక్కడో చదివాను''

మురళీ ముందు నిలబడ్డ రవళి తన దేహాన్ని చేత్తో అతనికి చూపుతూ..

''రోజురోజుకీ ఎండి'పండిపోయే ఈ బాహ్య పుటందం కన్నా అంతరంగపు అందమే అద్భుతమైనదని నేననుకుంటున్నాను'' అంది నిశ్చలంగా.

బుద్ధిమంతుడైన విద్యార్థిలా మొహం పెట్టాడు మురళి.

# కల్యాణి రీఎంట్రీ

**దర్శకుడు సూర్యకిరణ్‌ని పెళ్లాడాక సినిమాలకు దూరంగా వున్న కల్యాణి మళ్లీ సినిమాల్లో నటించడానికి సిద్ధమవుతోంది. శ్రీకాంత్ హీరోగా పోసాని కృష్ణమురళి దర్శకత్వంలో నిర్మాణం కానున్న సినిమా ద్వారా కల్యాణి రీఎంట్రీ అవుతోందని టాలీవుడ్ వర్గాల కథనం. ఇందులో మరో నాయికగా 'పోకిరి పిల్ల' ముమైత్ ఖాన్ నటించవచ్చని కూడా చెప్పుకుంటున్నారు.**

''మరి చదువంటే?'' మళ్లీ తనే అడిగింది.

''చదువుంటే మంచి ఉద్యోగం, హోదా, అంతస్థు..'' కొత్త టీచర్ దగ్గర బెరుకు తగ్గిన విద్యార్థిలా అన్నాడు.

''చదువు వల్ల సంస్కారం వస్తుంది. ఆ సంస్కారం ద్వారా లభించే హోదా పెళ్లికి ముఖ్యంగానీ కేవలం ఉద్యోగం వల్లే వచ్చే హోదా...మీరనుకునే అంతస్తూ వస్తాయని నేననుకోవడం లేదు. ఉద్యోగస్తులంతా సంస్కారులు కానట్టే సంస్కారవంతులు ఉద్యోగులు కానక్కర్లేదు. ఎదుటి మనిషిని అర్థం చేసుకోగలిగే సంస్కారవంతమైన ప్రవర్తనే మనిషి అందాన్ని, హోదాను పెంచుతుంది.

అర్థం అయ్యీ కానట్టు మొహం పెట్టిన మురళీ భుజాల మీద ఆప్యాయంగా చేతులు వేసింది.

ఇబ్బందిగా మొహం పెట్టి తలెత్తి రవళి కళ్లలోకి చూశాడు మురళి. ఇంకొంచెం ముందుకు జరిగింది.

ఇద్దరి మధ్యా దూరం దగ్గరైంది. అతను కూచున్నాడు. అతనికి ఎదురుగా ఆమె దగ్గరగా నిలబడుంది. ఫ్యాన్ గాలి వాళ్లిద్దరి మధ్యకి రావడానికి భయపడ్తోంది.


చలనం లేనట్టు కూచున్న మురళీతో...

''మీకన్నా రంగూ, రూపాల్లో అందగాళ్ళూ, ఉద్యోగం, హోదా ఉన్నవాళ్ళూ ఎంతోమంది పెళ్లిచూపులు చూసెళ్లారు నన్ను.

కానీ ఏం లాభం? 'అమ్మాయి నచ్చింది, అబ్బాయి అమెరికాలో ఉద్యోగం. మా హోదాకు తగ్గట్లు కట్నకానుకలు ఏమిస్తారో చెప్పండి' అని కొంతమంది.. 'మేం ఆధునిక భావాలు కలవాళ్లం. కానీ కట్నం వద్దు, పెళ్లి ఘనంగా జరిపిస్తే చాలు. ఏసి మ్యారేజ్‌హాలు, ఆడపడుచు లాంఛనాలు, డెలీషియస్ ఫుడ్‌లో ముప్పయి రకాలతో మెనూ...వంటి గొంతెమ్మ కోరికలతో రెండు రెట్లెక్కువ మరో రూపంలో వసూలు చేయాలనుకునేవాళ్ళు.

ఒకటా? రెండా? పెళ్లిచూపులు చూసీ చూసీ పిచ్చిదాన్నయ్యే పరిస్థితికొచ్చాను.

మధ్యతరగతి కుటుంబాల్లో అబ్బాయికి అమ్మాయి నచ్చితే చాలు. అమ్మాయి అభిప్రాయం అనవసరం అనుకునే ఛాందసభావాల్లోనే ఉన్నారు మావాళ్లింకా''



కళ్ళు పెద్దవి చేసి ఆసక్తిగా ఆమెనే చూస్తున్న మురళికి మరింత దగ్గరగా జరిగింది. అతని మొహం ఆమె ఎదకు అతి దగ్గర కావడంతో అతని ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో స్పీడు పెరిగింది. అతని శ్వాస, ఆమె ఎదపొదల్లో వేడిసెగలు పుట్టిస్తున్నా పట్టించుకోకుండా...

''కానీ పెళ్లిచూపుల్లో మీ వైపు కన్నెత్తి చూడని నన్ను...'అమ్మాయి నాకు నచ్చడం ముఖ్యం కాదు.. అమ్మాయి అభిప్రాయం కనుక్కోండి' అన్న మీ మాటలు నన్ను మీ వైపు చూసేలా చేశాయి.

తర్వాత... కట్నకానుకలొద్దు, కట్టుబట్టలతో పంపితే చాలని మీ నుండి ఫోనొచ్చాక ఆలోచించాను.

అప్పుడు మీ రంగు, అందం ఇవేమీ నాక్కన్పించలేదు. కన్పించిందల్లా చల్లని వెన్నెలలాంటి మీ మనసు.

ఇప్పుడు చెప్పండి... నేను మిమ్మల్ని మనసుతో చూస్తున్నాను... మీరు నా రూపం చూసి న్యూనతా భావాన్ని పెంచుకుంటూ పోతే.. కలిసి జీవించాల్సిన మనం శారీరకంగా ఒకటవడం ఎలాగూ తప్పదు.

అనురాగం లేని జీవితం, ఇంధనం లేని యంత్రం లాంటిది. నేనటువంటి జీవితాన్ని కోరుకోవడం లేదు..'' అంది రవళి కామాలు, ఫుల్‌స్టాప్‌లూ లేకుండా.

''రవళీ!...'' అన్నాడు మురళి గొంతు పెగల్చుకుని.

అంతే...మౌనం వీడి మురళీ తొలిసారి తన పేరు ఉచ్ఛరించేసరికి అప్పటివరకూ అతని ఉంగరాల జుట్టుని రింగులు తిప్పుతున్న ఆమె చేతివేళ్ళు ఏకమై, అతని తలని హృదయానికి గట్టిగా హత్తుకునేసరికి, ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. మెల్లగా తన రెండుచేతుల్నీ ఆమె నడుం చుట్టూ వలయంలా బిగించి మెల్లగా ఆమె ఎదమధ్య ముద్దుల ముద్రలు వేస్తుంటే రవళి అతన్ని గాఢంగా అల్లుకుపోతోంది.

ఎన్నడూ చవిచూడని ఆ స్పర్శ అతనిలో ఇంద్రచాపాలను ఆవిష్కరించింది.

అప్పటివరకూ వేడుక చూస్తున్న చందమామ, మబ్బులమాటుకెళ్లి మురళీ, రవళిల ఏకాంతానికి అడ్డుతప్పుకుంది.

☆